ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 01.03.2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. నిరుద్యోగ యువతకు జీవనోపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 6000 కోట్ల రూపాయల స్వయం ఉపాధి పథకాన్ని రేపు వనపర్తిలో ప్రారంభిస్తారు.
2. కేంద్రం నుంచి ప్రాజెక్టులు, నిధుల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై చేసిన విమర్శలను కేంద్ర బొగ్గు మంత్రి కిషన్ రెడ్డి ఈరోజు ఖండించారు.
3. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ఎస్ ఎల్ బి సి సొరంగం ప్రమాదంలో సహాయ రక్షణ చర్యలను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. సొరంగంలో చిక్కుకున్న వ్యక్తుల ఆచూకీ ఇంకొద్ది గంటల్లో తెలిసే అవకాశం ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు.
4. TS EAPCET దరఖాస్తుల స్వీకరణ ఈరోజు ప్రారంభమైంది.

**SCHEME:**

నిరుద్యోగ యువతకు జీవనోపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 6000 కోట్ల రూపాయల స్వయం ఉపాధి పథకాన్ని రేపు వనపర్తిలో ప్రారంభిస్తారు ఈ పథకం కింద ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి యూనిట్ల పంపిణీ జరుగుతుంది. బ్యాంకర్లు ఈ పథకంలో చురుకుగా పాల్గొని యూనిట్లకు రుణాలు పంపిణీ చేయాలని ప్రభుత్వం పిలుపునిచ్చింది.

**ADD SCHEME:**

ఇందిరమ్మ మహిళా శక్తి పథకంలో రెండు విడతలుగా 40 వేల ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ జరుగుతుందని తెలంగాణ మైనారిటీస్ ఆర్థిక సంస్థ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ చెప్పారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు వనపర్తి లో ఈ మెషిన్లను అందచేస్తారు మొదటి విడతలు

తెలంగాణలోని తొమ్మిది జిల్లాల్లో 10,490 ఉచిత కుట్టుమిషన్ లను రెండో విడతలో 31,740 కుట్టు మిషన్లను పంపిణీ చేస్తారు.

**KISHAN REDDY:**

కేంద్రం నుంచి ప్రాజెక్టులు, నిధుల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై చేసిన విమర్శలను కేంద్ర బొగ్గు మంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. హైదరాబాద్ లో ఈరోజు విలేఖరులతో మాట్లాడుతూ ఆయన... తనపై చేసిన ఆరోపణలు నిరాధారమైనవి అనీ, కక్షతో కూడుకున్న అసత్య ఆరోపణలని ఆయన అన్నారు. తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకు ముఖ్యమంత్రి ఈ ఆరోపణలు చేస్తున్నారని, అది జరగదని కిషన్ రెడ్డి అన్నారు. కేంద్రం అయినా, రాష్ట్ర ప్రభుత్వం అయినా అభివృద్ధి ప్రాజెక్టులకు నిధులు తెచ్చుకునేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికలు ఉన్నాయని మంత్రి చెప్పారు. తను, తన పార్టీ bjp ప్రజలు, రాష్ట్ర సంక్షేమం కోసమే పని చేస్తున్నామని, తను విలువలు కల వ్యక్తినని ఆయన స్పష్టం చేశారు. లక్షా 66 వేల కోట్ల రూపాయల నిధులు కావాలని ముఖ్యమంత్రి కేంద్రానికి లేఖ రాశారని, Metro Rail, ప్రాంతీయ రింగ్ రోడ్ ప్రాజెక్టుల ప్రక్రియ జరుగుతోందని చెప్పారు. Metro రెండో విడత ప్రాజెక్ట్ కి ఆమోదం తెలియచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి 10 నెలల సమయం పట్టిందని గుర్తు చేస్తూ కిషన్ రెడ్డి, వెంటనే ఆమోదాలు కావాలని ముఖ్యమంత్రి ఎలా డిమాండ్ చేస్తారని ప్రశ్నించారు.

**(Soundbyte- Kishan Reddy)**

BC reservation ల గురించి మాట్లాడుతూ కేంద్రమంత్రి బీసీలకు రావాల్సిన రిజర్వేషన్ లు వారికే ఇవ్వాలని తమ పార్టీ భావిస్తోందని చెప్పారు.

MSL

**S L B C:**

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ఎస్ ఎల్ బి సి సొరంగం ప్రమాదంలో సహాయ రక్షణ చర్యలను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. సొరంగంలో చిక్కుకున్న వ్యక్తుల ఆచూకీ ఇంకొద్ది గంటల్లో తెలిసే అవకాశం ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. టన్నెల్ వద్ద విలేఖరులతో

మాట్లాడుతూ మంత్రి ఘట నా స్థలం సమీపంలో లోపల వ్యక్తులు ఉన్న ఆనవాలు లభించిన చోట తవ్వకాలు జరుపుతున్నారని ఆయన చెప్పారు స్కానింగ్ ద్వారా తెలిసిన వివరాల ప్రకారం 5 నుంచి 8 మీటర్ల మట్టి కుప్ప కింద నలుగురు వ్యక్తులు చిక్కుకుని ఉన్నట్లు తెలిసిందని చెప్పారు మిగిలిన నలుగురు కార్మికులు టన్నెల్ బోరింగ్ మెషిన్ కింద చిక్కుకొని ఉన్నారని భావిస్తున్నారు మొత్తం 12 నిపుణుల బృందాలు సహాయ రక్షణ చర్యల్లో పాల్గొంటున్నారని మంత్రి వెల్లడించారు. సహాయ రక్షణ చర్యలు అవసరమైనంత వేగంగా జరగడం లేదన్న విమర్శను తిప్పికొడుతూ ఆయన అటువంటి వ్యాఖ్యలు చేసే వారికి సొరంగంలో ఉన్న తీవ్రమైన పరిస్థితుల గురించి అవగాహన లేదని అన్నారు.

PTC, NKL

**CM-BROCHURE:**

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ బ్రోషర్ వెబ్సైట్ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఆవిష్కరించారు స్కూల్ యూనిఫామ్ నమూనాలను ఆయన సమీక్షించారు పోలీస్ స్కూల్ ను సైనిక్ స్కూల్ మాదిరిగా దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. స్కూళ్లలో ప్రవేశానికి పోలీస్ అమరవీరుల పిల్లలకు ప్రాధాన్యత ఇవ్వాలని కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

MSL

**CM-REVIEW:**

హైదరాబాదులోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖనిజాభివృద్ధి సంస్థపై సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సమావేశం సందర్భంగా గల్ఫ్ ప్రాంతాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు ఎ క్స్ గ్రేషియా చెల్లింపు అంశం ప్రస్తావనకు వచ్చింది. వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి 113 ప్రభావిత కుటుంబాలకు తక్షణ నిధులు విడుదల చేయాలని ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి రామకృష్ణారావును ఆదేశించారు.

MSL

**VICE PRESIDENT:**

ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ రేపు రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ఉపరాష్ట్రపతి ఐఐటి హైదరాబాద్ ను సందర్శించి , అధ్యాపకులు, విద్యార్థులతో ముచ్చటిస్తారు. నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో ఉప రాష్ట్రపతి పాల్గొని , రేపు రాత్రికి ఢిల్లీకి తిరుగు ప్రయాణమవుతారు. ఉప రాష్ట్రపతి పర్యటనకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

PN

**GROWTHX2025:**

వచ్చే దశాబ్దానికి రాష్ట్రాన్ని ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర IT పరిశ్రమల శాఖ మంత్రి D శ్రీధర్ బాబు చెప్పారు. హైదరాబాద్ లోని HICC లో ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ – FTCCI, ఏర్పాటు చేసిన మొట్టమొదటి GrowthX2025 సదస్సును మంత్రి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ... రాష్ట్రాన్ని ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పలు విధనపరమైన నిర్ణయాలు తీసుకుందన్నారు. గ్రోత్ X లాంటి సదస్సుల వల్ల సాంకేతిక పరిజ్ఞానన్ని అందిపుచ్చుకోవటంలో పరిశ్రమలు సవాళ్ళను అధిగమిచగలుగుతాయని అభిప్రాయపడ్డారు. దైనందిన జీవితంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పాత్ర పెరుగుతోందనీ చెప్తూ, పరిశ్రమల ఉత్పాదకతనూ , లాభాలనూ పెంచుకోవటానికి నూతన పరి జ్ఞానాలను వేగంగా అందుపుచ్చుకోవాలని మంత్రి చెప్పారు. నూతన టెక్నాలజీల పట్ల ముఖ్యంగా చిన్న , మధ్యతరగతి పరిశ్రమలకు అవగాహన పెంచటానికి FTCCI లాంటి సంస్థలు చొరవ చూపాలని సూచించారు. పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ సహా పరిశ్రమల అధినేతలు ఈ సదస్సుకు హాజరయ్యారు. సాంకేతిక పరి జ్ఞానాన్ని అనుసరించటంలో MSME లూ ఎదుర్కొంటున్న సవాళ్ళపై ఈ సదస్సు దృష్టిపెడుతోంది.

MSL

**EAPCET:**

ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే EAP-CET దరఖాస్తుల స్వీకరణ ఈ రోజు ప్రారంభమైంది. ఈనెల 4 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని సెట్

కన్వీనర్ దీన్ కుమార్ తెలిపారు. గత నెల 25 నుంచే దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కావాల్సి ఉండగా 15 శాతం నాన్ లోకల్ కన్వీనర్ కోటా అంశంపై స్పష్టత కోసం ప్రభుత్వం వాయిదా వేసింది. ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు అమలవుతున్న 15 శాతం నాన్ లోకల్ కోటాను రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది.

DESK

**CABINET:**

రాష్ట్ర మంత్రివర్గం ఈనెల ఆరో తేదీన సమావేశం కానుంది. ఎస్సీ వర్గీకరణ , బీసీలకు 42% రిజర్వేషన్ల సంబంధించిన బిల్లులపై సభలో చర్చించనున్నారు. వాటిని ఆమోదించేందుకు ప్రత్యేక శాసనసభ సమావేశాల తేదీలను కూడా ఖరారు చేస్తారు . అదనంగా మంత్రివర్గం శాసనసభ బడ్జెట్ సమావేశాలకు సంబంధించిన నిర్ణయం తీసుకుంటుంది.

DESK

**INTER EXAM:**

రాష్ట్రంలో ఈనెల 5వ తేది నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సూచించారు. పరీక్షల నిర్వహణపై నిన్న సాయంత్రం ఆమె వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ... కాపీయింగ్ కి ఆస్కారం లేకుండా చూడాలని , చేతి గడియారాలు సహా ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదన్నారు. ఈనెల 5 నుంచి 25 వరకు పరీక్షలు జరిగే కేంద్రాల వద్ద జీరాక్స్ సెంటర్లు మూసి వేసేలా చర్యలు తీసుకోవాలని పోలీసులను శాంతికుమారి ఆదేశించారు.

DESK

**POWER:**

గత నెల 26వ తేదీన రికార్డ్ స్థాయిలో విద్యుత్ డిమాండ్ నమోదయిందని శాఖ తెలియజేస్తుంది. రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా 26వ తేదీన 16,600 ఒక్క మెగా వట్ల విద్యుత్

డిమాండ్ నమోదయిందని అధికారులు తెలియచేశారు.. మార్చిలో రోజువారి పీక్ డిమాండ్ 17,500 మెగా వాట్లకు చేరుకోవచ్చునని అధికారులు అంచనా వేస్తున్నారు ఈ నేపథ్యంలో తమ తమ పరిధిలో అన్ని విధాల డిమాండ్ నెరవేర్చేందుకు ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అధికారులను ఆదేశించారు.

DESK

**TEMPERATURE:**

రాష్ట్ర వ్యాప్తంగా రేపటి నుంచి గరిష్ట ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. 39 డిగ్రీల సెల్సియస్ వరకు గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని చెప్తూ అన్ని జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. నిన్న భద్రాచలంలో అత్యధికంగా 38.3 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదయింది. రాత్రి వేళల్లో కూడా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని పేర్కొంది. కాగా , మార్చి, ఏప్రిల్, మే నెలల్లో తీవ్రమైన వడగాలులు వీస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.

DESK

**CENSUS:**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే రెండో విడత నిన్న పూర్తిది ఈ విడతలో 18,539 కుటుంబాలు తమ వివరాలను సమర్పించాయి. మూడు లక్షల 56 వేల కుటుంబాల నుంచి వివరాలు సేకరించాలని రీ సర్వే లక్ష్యం కాగా కేవలం 5.21% లక్షిత కుటుంబాలు తమ సమాచారాన్ని అందించాయి ఇంతవరకు కోటి 12 లక్షలకు పైగా కుటుంబాలు ఈ సర్వేలో పాల్గొన్నాయి.

DESK

**D C A:**

ఔషధ నియంత్రణ పాలనా యంత్రాంగం గత నెలలో తెలంగాణలో 28 రక్త నిధులల్లో తనిఖీలు నిర్వహించి నాలుగు బ్లడ్ బ్యాంకులపై వివిధ ఉల్లంఘనలకు గాను చర్య తీసుకుంది రక్తం రక్తం

ఉత్పత్తులను హెచ్ఐవి హెపటైటిస్ తో సహా వివిధ రకాల వ్యాధులకు గాను సవ్యంగా స్క్రీన్ చేస్తున్నారో లేదో చూసేందుకు రక్తం నిల్వలో జాగ్రత్తలు బ్లడ్ బ్యాంకులు వసూలు చేసే ప్రాసెసింగ్ చార్జీలు మొదలైన అంశాల పైన ఈ బృందాలు దృష్టి కేంద్రీకరించాయి అనేక చోట్ల రిస్క్ ఆధారంగా ముందస్తు సమాచారం లేకుండా తొమ్మిది బ్లడ్ బ్యాంకుల్లో డిసిఏ ప్రత్యేక బృందాలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి.

DESK



**SCHEME**:

Chief Minister Revanth Reddy will launch a ₹6,000 crore self-employment scheme tomorrow in Wanaparthy, aimed at providing livelihood opportunities for unemployed youth. Under this initiative, self-employment units will be distributed through SC, ST, BC, and Minority Corporations. The government has urged bankers to actively participate in sanctioning loans for these units. 05 DESK

**GROWTH X**:

Minister for IT and Industries, D.Sridhar Babu stated that the government is working with the goal of transforming the state into a trillion-dollar economy in the coming decade. He inaugurated the first-ever GrowthX 2025 conference organized by the Federation of Telangana Chambers of Commerce and Industry (FTCCI) at HICC, Hyderabad. Speaking on the occasion, he mentioned that the government has taken several policy decisions to achieve this ambitious goal. He urged small and medium enterprises (SMEs) to adopt to evolving technologies and embrace new knowledge. The minister opined that conferences like GrowthX help industries overcome challenges by facilitating access to technological advancements. Highlighting the increasing role of Artificial Intelligence (AI) in daily life, he emphasized the need for industries to quickly adopt emerging technologies to enhance productivity and profitability. He also suggested that organizations like FTCCI should take the initiative to spread awareness about new technologies, especially among SMEs.The conference was attended by Industries Department Special Chief Secretary Jayesh Ranjan, along with industry leaders. The discussions focused on the challenges faced by Micro, Small, and Medium Enterprises (MSMEs) in adopting advanced technologies. 16 MSL

**CABINET**:

The State cabinet is set to meet on the 6th of this month. It will discuss and approve bills related to SC classification and 42% reservations for BCs, while also finalizing the dates for special Assembly sessions to pass them. Additionally, the cabinet is likely to make a decision regarding the Assembly budget session.

04 DESK

T & U:25



**C P M** :

CPM state secretary John Wesley has demanded that the state government set up a committee of experts and conduct a judicial inquiry into the SLBC tunnel accident.Speaking to reporters in Nalgonda, he criticized the government for not yet disclosing the reasons behind the incident. He stated that the accident could have been avoided if proper repairs were carried out before resuming work. He also alleged that the central government remained a spectator in this matter and failed to provide any technical assistance. 06 PTC-NLG

**SHOPS**:

The government has permitted shops in Hyderabad to remain open 24 hours during the month of Ramadan. These orders will be in effect until the 31st of this month. 02 DESK

**CENSUS**:

The second phase of the caste census survey undertaken by the state government was completed yesterday. A total of 18,539 families submitted their details in this phase. While the re-survey aimed to collect data from over 3.56 lakh families, only 5.21% of the targeted households provided information. So far, more than 1.12 crore families have participated in the survey. 05 DESK

**INTER**:

Students appearing for the Intermediate exams starting from the 5th of this month are prohibited from carrying electronic devices, including wristwatches. Officials have made it clear that students wearing watches will not be allowed into the exam centers. To help students keep track of time, a bell will ring every 30 minutes, and invigilators will announce it. Additionally, Chief Secretary Shanti Kumari has ordered the closure of Xerox centres near exam centres. 06 DESK

**POWER**:

The Energy Department has reported that a record-high electricity demand of 16,601 megawatts was registered on the 26th of this month, marking the highest in the state's history. Officials estimate that the daily peak demand could reach 17,500 megawatts in March. In light of this, Energy Department Principal Secretary Sandeep Kumar Sultania has instructed all officials to make necessary arrangements within their respective jurisdictions. 05 T & U: 49 DESK



**EAPCET**:

The application process for TS EAPCET admissions into Engineering, Agriculture and Pharmacy courses in Telangana has begun today. The TS EAMCET information brochure will now include regulations based on the latest government order (GO), which clarifies local and 15% non-local quota criteria. Students can apply without a late fee until April 4. Meanwhile, as per government directives, the Higher Education Council has decided to cancel exam centres in Vijayawada and Kurnool. According to GO 15, Andhra Pradesh students are not eligible for admissions under the 15% non-local quota this year. 08 DESK

**TEMPERATURE**:

The Hyderabad Meteorological Centre has predicted that temperatures will rise in the state from now on. It stated that daily temperatures will range between 36 to 38 degrees Celsius and has issued a yellow alert for all districts. Night temperatures are also gradually increasing. Furthermore, the weather centre has predicted that the intensity of heat in March, April and May will be higher than usual, with severe heat waves expected. It also mentioned that temperatures could reach between 44 to 46 degrees Celsius in April and May. 07 DESK

**ADD SCHEME**:

Telangana Minorities Finance Corporation (TGMFC) chairman, Obedulla Kothwal said that 40,000 free sewing machines will be distributed across the State in two phases under the Indiramma Mahila Shakti scheme. He Said Chief Minister Revanth Reddy will hand over the machines in Wanaparthy tomorrow. In the first phase, 10,490 free sewing machines will be distributed across nine districts in Telangana while in the second phase 31,740 machines will be given to the beneficiaries. 06 DESK

**M L C**

The Telangana Pradesh Congress Committee (TPCC) suspended its MLC Chintapandu Naveen Kumar aka Teenmaar Mallanna over alleged anti-party

activities. The action was taken against Mallanna after he failed to respond to a show cause notice by the party for criticising the State caste census survey report. Reacting to the notice, Teenmar Mallanna said that the showcase notice would not change his views of the Telangana caste census. 06 **T:76**
PN



**CM-BROCHURE**:

Chief Minister Revanth Reddy unveiled the Young India Police School brochure and website today. He reviewed the models of the school uniforms. The Chief Minister suggested that the police school should be developed as a role model for the nation, similar to Sainik Schools. He also emphasized that priority should be given to the children of police martyrs in admissions.
05 MSL

**D C A**:

The Drug Control Administration (DCA) during February 2025, conducted inspections at 28 blood centres across Telangana and initiated action against four blood banks for various violations. The teams conducted the inspection focusing on the proper screening (testing) of blood and blood components for transmissible diseases, including HIV and Hepatitis, storage conditions of blood and components, and the processing charges collected by blood centres. Risk-based inspections were conducted without prior notice at nine blood centres by special teams formed by the DCA. 07
DESK

**CM- REVIEW**:

Chief Minister Revanth Reddy conducted a review meeting on the Mineral Development Department at the Police Command Control Centre in Hyderabad. During the meeting, the issue of ex-gratia for the families of workers who died in the Gulf was brought up. Responding immediately, the Chief Minister directed Finance Department Principal Secretary Ramakrishna Rao to release funds immediately for 113 affected families. 05
MSL

**S L B C**:

Rescue operations at the SLBC tunnel are being carried out intensively. He mentioned that the whereabouts of the missing individuals are likely to be discovered within a few hours. The minister explained that excavation is underway

at the location where traces of people inside the tunnel were identified. According to scanning results, the remains of four individuals were found under a 5-8 meter soil mound, while another four workers are believed to be trapped under the tunnel boring machine. He further informed that a total of 12 expert teams are involved in the rescue operations. Addressing criticism that the work is not progressing fast enough, Jupally expressed his anger, stating that those making such remarks do not understand the dire conditions inside the tunnel. 10 PTC/NKL

T &U:103



**KISHAN REDDY**:

Union Coal Minister G Kishan Reddy today condoned the allegations levelled against him by Chief Minister A Revanth Reddy regarding projects and funds from the centre. Addressing the media in Hyderabad, he said the allegations are baseless, wrong and filled with vendetta. He further said the Chief Minister's allegations are nothing but an effort to divert public attention from his failures. Stating that there is no fact in the allegations levelled against him, the Union Minister said the CM' allegations cannot divert the public attention. He said there is a clear action plan for getting funds for development projects either in the centre or the State governments. The minister made it clear that he and his party, BJP, works for the welfare people and the state. He also added that he is a person of values. Stating that the Chief Minister wrote a letter seeking help for allocation of 1.66 lakh crore rupees, the Minister said proposals on Metro Rail and RRR will take their process. While the State Government itself has taken 10 months to give approval to Metro phase -II, how can the chief minister demand approvals instantaneously.

**(Soundbyte- Kishan Reddy)**

Over BC reservations, the Union Minister said, his party is expecting the reservations due to BCs, should be given to them only. 16 119 MSL

## H E A D L I N E S

01. Chief Minister Revanth Reddy will launch a ₹6,000 crore self-employment scheme tomorrow in Wanaparthy aimed at providing livelihood opportunities for unemployed youth.

02. Union Coal Minister Kishan Reddy today condemned the allegations levelled against him by Chief Minister Revanth Reddy regarding projects and funds from the centre.

03. Minister Jupally Krishna Rao said that rescue operations at SLBC tunnel are being carried out intensively and the whereabouts of the missing persons are likely to be discovered by tomorrow.

04. The application process for TS EAPCET has began today.

**O R D E R**

SCHEME → ADD SCHEME → KISHAN REDDY →

S L B C → CPM → CM-BROCHURE → CM-REVIEW → ////BREAK///// → GROWTH X →

EAPCET → CABINET → SHOPS →

INTER → POWER → TEMPERATURE →

CENSUS → D C A → ML C →

AND OTHER ITEMS ( IF ANY) →